ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 03-04-2026 సంపుటి : 1 సంచిక :287 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## ట్రంప్ చితిమంటల్లో ప్రపంచం విలవిల

పశ్చిమాసియా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో అంతుచిక్కడం లేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ యుద్ధం వల్ల ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతున్నా అగ్రరాజ్యం అమెరికా పట్టించుకోవడం లేదు. అమెరికా షరతులకు లొంగేది లేదని ఇరాన్ కరాఖండిగా చెప్పడంతో ఎటు వెళుతుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. పరిస్థితి ఇలాగే ఉంటే పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచంలో తలెత్తే ఆర్థిక సమస్యల గురించి చర్చ మొదలైంది. నెల రోజులు దాటిన యుద్ధంతో చమురు నుంచి ఆహారం వరకు ప్రభావితం అవుతున్నాయి. అమెరికాకు మంగళవారం నాటి వరకు 36 బిలియన్ డాలర్లకు పైగా నష్టం జరిగింది. ప్రతి సెకనుకు 11,574 డాలర్లు ఖర్చు అవుతున్నాయి. ట్రంప్‌కు వ్యతిరేకంగా అమెరికాలో గడచిన తొమ్మిది నెలల్లో మూడుసార్లు అక్కడి కార్మికవర్గం ప్రదర్శనలు చేశారు. ఎవరినైనా అదుపులోకి తెచ్చుకోవాలంటే అంతర్జాతీయ సూత్రాలను పక్కన పెట్టు, జనం మీద బాంబులు వేసి చంపు, దేశాలను నాశనం చేయి,

2లో..



## కాంగ్రెస్ 'యువరాజు'కు వందోసారి కూడా ఓటమి తప్పదు: ప్రధాని మోదీ



అస్సాంలో భాజపా మూడోసారి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

## ఏపీకి శాశ్వత రాజధానిగా అమరావతి: ఎంపీ పురందేశ్వరి



2లో..

## ప్రధాని మోదీతో మంత్రి లోకేశ్, కూటమి ఎంపీల భేటీ

ప్రధాని నరేంద్ర మోదీతో ఏపీ మంత్రి లోకేశ్, కూటమి ఎంపీల బృందం భేటీ అయింది. లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో లోకేశ్‌తో పాటు ఎంపీలు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.



మోదీని శాలువాతో లోకేశ్ సత్కరించారు. ఈ సందర్భంగా కంగ్రాట్స్ అంటూ ఆయన్ను ప్రధాని అభినందించారు. అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లను కూడా లోకేశ్, ఎంపీలు కలిశారు. సభలో బిల్లు పెట్టి ఆమోదం పొందేందుకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

2లో..

## ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరింది

అమరావతి బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మకమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిందని చెప్పారు. అమరావతికి లభించిన ఈ గౌరవం ప్రతీ ఆంధ్రుడికీ గర్వకారణమన్నారు. అమరావతి ప్రస్థానంలో ప్రతి అడుగులో ప్రధాని మోదీ అండగా నిలిచారని తెలిపారు. రాజధాని రైతులు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివని, ఈ విజయం వారికే అంకితమన్నారు. అమరావతే ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని చెప్పారు."అమరావతికి ఘనమైన చరిత్ర ఉంది. వైకాపా మినహా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు బిల్లుకు మద్దతిచ్చాయి. అమరావతితో నాకు చాలా ఎమోషన్ ఉంది. కుట్రలు, విధ్వంసకర పరిస్థితులను ఎదుర్కొని రాజధాని సంపాదించుకున్నాం.



## ఇది అమరావతి విజయం..

### ఏపీ అభివృద్ధిని ఆపలేరు: నారా లోకేశ్



అమరావతి: అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. 'నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్– నా రాజధాని అమరావతి' అని ఐదు కోట్ల ఆంధ్రులు గర్వంగా నినదించే చరిత్రాత్మక రోజుకు పార్లమెంటు వేదిక కావడం సంతోషంగా ఉందని చెప్పారు.

2లో..

## ఉచిత విద్యుత్ పథకంతో చేనేత కుటుంబాలకు ఉపశమనం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమల్లోకి తెచ్చి మరో ఎన్నికల హామీని నెరవేర్చిందని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.



## పులి సంచరిస్తోందని తెలియక..

### చిక్కుకున్న 50 మంది సందర్శకులు




## అమరావతి బిల్లుకు లోక్‌సభలో ఆమోదం..

### స్వాగతించిన మంత్రి పొన్నం



- ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు.. లోక్‌సభలో ఆమోదం పొందడాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు.

## పవిత్ర భూమిలో రాజధాని వర్ధిల్లుతుంది: ఆర్. కృష్ణయ్య



# సంపాదకీయం

## గ్రీన్‌హంట్ నుంచి కగార్ దాకా...

'ఈ దుర్మార్గమైన వ్యవస్థను కూలద్రోయాల్సిందే సార్.. నేను కూడా అన్నలతో కలిసి పనిచేయాలనుకుంటున్నాను..' అని ఇంజనీరింగ్ చదువుతున్న శ్రీనివాస్ అనే 20 ఏళ్ల యువకుడు 1990లో చెప్పాడు. నేను ఆశ్చర్యపోయాను. 'నీకు నక్సలైట్ల గురించి ఏమి తెలుసని వారితో కలిసి పనిచేయాలనుకుంటున్నావు? ముందు బాగా అధ్యయనం చేయి, పుస్తకాలు చదువు.. వారి సిద్ధాంతం పట్ల అవగాహన వస్తే నీకు నచ్చినట్లే చేయి' అని నచ్చజెప్పాను. అతడికి నా మాటలు రుచించినట్లు లేదు. తర్వాత కలవడం మానేశాడు. ఒకటి రెండు చోట్ల రచయితల సమావేశాలలో, బంధుమిత్రుల ఇళ్లలో తటస్థించేవాడు కానీ, నాతో పొడిపొడిగా మాట్లాడేవాడు. ఒక రోజు హైదరాబాద్‌లో నేను పని చేస్తున్న దినపత్రిక కార్యాలయానికి వచ్చాడు. గడ్డం పెంచుకుని మాసిపోయిన దుస్తులతో కనిపించాడు. 'నేను ఇప్పుడు అజ్ఞాతంలో ఉన్నాను. మురికివాడల్లో పనిచేస్తున్నాను. ఈ ప్రెస్ రిలీజ్ పూర్తిగా అచ్చుకావాలి' అని గుసగుసగా మాట్లాడి మాయమయ్యాడు. ఆ తర్వాత కొద్ది రోజులకు నేను ఢిల్లీ వచ్చాను. ఒక ఏడాది తర్వాత సెలవుపై హైదరాబాద్ వచ్చే సరికి బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శ్రీనివాస్ సంస్మరణ సభ జరుగుతోంది. హైదరాబాద్ పొలిమేరల్లోనే అతడి ఎన్‌కౌంటర్ జరిగింది. శ్రీనివాస్ గురించి ప్రముఖ విప్లవ రచయితలు ఆవేదనతో, ఆవేశంగా మాట్లాడారు. అతడు రాసినవన్నీ పుస్తకంగా అచ్చేసి ఆవిష్కరించారు. ఒక్కగానొక్క కొడుకును కోల్పోయిన అతడి తల్లిదండ్రులు ప్రెస్‌క్లబ్‌లో ఒక మూలన కూర్చుని మౌనంగా రోదిస్తున్నారు.

శ్రీనివాస్ మాదిరే 1975లో కృష్ణా జిల్లా నుంచి గరికపర్రుకు చెందిన సూరపనేని జనార్దన్ వరంగల్ రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీలో నాలుగో సంవత్సరం చదువుతూ మాయమై, గిరాయిపల్లి అడవుల్లో ఎన్‌కౌంటర్‌కు గురయ్యాడు. ఇలాంటి ఎందరో విద్యార్థికులు, యువతీ యువకులు ఆకస్మికంగా నక్సలైట్లుగా మారి ప్రాణాలు కోల్పోయారు. అమర్ రహే నినాదాలతో గోడలు నిండిపోవడం, అమరత్వాన్ని కీర్తిస్తూ కవిత్వం రాయడం మామూలైపోయింది. చాలాకాలం వరకూ, ఎక్కడైనా అన్యాయాలు జరిగితే నక్సలైట్లు ఆదుకుంటారని అనుకునే సామాన్య జనం ఉండేవారు. అందుకే 1983లో ఎన్టీఆర్ నర్సంపేట, ములుగు ప్రాంతాల్లో తిరిగినప్పుడు 'నక్సలైట్లే దేశభక్తులు' అన్నారు. కానీ రెండేళ్లలోనే ఆయన వైఖరి మారిపోయింది. నినాదాలివ్వడం వేరు, ప్రభుత్వాన్ని నడపడం వేరు. గద్దర్, వంగపండు లాంటి గాయకులు పాడే పాటలు, విప్లవ రచయితల కవితలు, ఉపన్యాసాలు ఒకప్పుడు తెలుగు ప్రాంతాలను ఉర్రూతలూగించేవి. ఈ వెల్లువలో పవన్ కల్యాణ్ లాంటి సినిమా నటుడు కూడా అన్నల్లో చేరాలనుకున్నారని, ఆయనను చిరంజీవి వారించారని ఎంత మందికి తెలుసు? వివిధ పార్టీల్లో ఉన్న పలువురు రాజకీయ నాయకులకు నక్సల్ నేపథ్యం ఉన్న విషయం సత్యదూరం కాదు.

ఆర్థిక సంస్కరణల తర్వాత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయి. సహజంగానే నక్సలైట్లు ప్రతిపాదించే ఆర్థిక నమూనాను సంస్కరణల అనంతరం భారతదేశం అవలంబించిన ఆర్థిక నమూనా తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. మొదట్లో నక్సలైట్ల హింసాకాండ గురించి పార్లమెంట్‌లో ప్రశ్నలు వచ్చినప్పుడు 'శాంతి భద్రతలు రాష్ట్ర ప్రభుత్వ పరిధికి సంబంధించిన అంశం' అని కేంద్ర హోంమంత్రి సమాధానం చెప్పేవారు. అయితే ఆర్థిక సంస్కరణలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కలిసికట్టుగా పనిచేసేందుకు పురిగొల్పాయి. ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టిన పీవీ నరసింహారావు నక్సలైట్ సమస్యను ఆర్థిక, సామాజిక సమస్యగా భావించారు. ఆయన తరువాయి ప్రధానమంత్రులు అలా భావించలేదు. ఆర్థిక సంస్కరణల ఫలితంగా ఉపరితలంలోనే కాదు, పునాదిలో కూడా మార్పులు వచ్చాయి. ఈ మార్పుల మూలంగా నక్సలైట్ ఉద్యమం అడవులకు పరిమితమవుతూ, తన అస్తిత్వాన్ని కోల్పోయే పరిస్థితి వస్తుందని గ్రహించే నాటికే చాలా ఆలస్యం జరిగింది. 'ఏ ప్రజల పేరిటనైతే ఒక పంథాను అవలంబిస్తున్నారో, ఆ ప్రజలకు ఆ పంథా పట్ల ఆమోదం ఉన్నదా, అసలు అవగాహన ఉన్నదా, ఆ పంథాను అమలు చేసే క్రమంలో చేస్తున్న హాని, తీస్తున్న ప్రాణాలు, తెస్తున్న నిర్బంధం విప్లవానికి అనివార్యమా..?' అని పౌరహక్కుల మేధావి బాలగోపాల్ 1998లోనే ప్రశ్నించారు. 2026లో లొంగిపోయిన సీనియర్ మావోయిస్టు నేత మల్లోజుల వేణుగోపాలరావు కూడా అదే అన్నారు. మావోయిస్టు ఉద్యమం తన స్వయం కృతాపరాధాల వల్ల తప్పుల వల్ల సామాజిక పునాది కోల్పోయిందని, తమదొక విఫల ప్రయోగమని, కొన్ని దశాబ్దాలు ఆ ఉద్యమంలో పనిచేసిన తర్వాత ఆయన చెప్పడం ఆశ్చర్యకరం. ఈ విఫల ప్రయోగానికి సంకేతాలు నక్సలైట్ ఉద్యమ సహ వ్యవస్థాపకుడైన కానూ సన్యాల్ ఆత్మకథలో కూడా ఉన్నాయి.

ఆసక్తికరమైన విషయం ఏమంటే ఆర్థిక సంస్కరణలు తీవ్రతరం అవుతున్న రోజుల్లోనే 2000 సంవత్సరంలో మావోయిస్టులు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీని స్థాపించారు. 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును హతమార్చే ప్రయత్నం చేశారు. ఈ శతాబ్ది మొదటి దశకంలో అనేక మంది పోలీసులు నక్సల్స్ దాడుల్లో మరణించారు. 2009లో హోంమంత్రి చిదంబరం సారథ్యంలో ఆపరేషన్ గ్రీన్‌హంట్ ప్రారంభమైంది. నక్సలిజం భారతదేశానికి అత్యంత ప్రమాదకరమైన అంతర్గత ముప్పుగా నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ అభివర్ణించిన తర్వాత 2010లో నక్సల్స్ నేతలు చెరుకూరి ఆజాద్, 2011లో కిషన్‌జీల ఎన్‌కౌంటర్ జరిగింది.

2011 డిసెంబర్‌లో ఒక రోజు పార్లమెంట్ సెంట్రల్ హాలులో అప్పటి కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి జైరాం రమేశ్‌తో మాట్లాడుతుండగా ఆపరేషన్ గ్రీన్‌హంట్ ప్రస్తావన వచ్చింది. 'కేంద్ర స్థాయిలో చర్చలు జరిపే ఆలోచన ఏమైనా ఉన్నదా?' అని నేను అడిగాను. 'ఎవరున్నారు చర్చలు జరపడానికి?' అని ఆయన ఎదురు ప్రశ్నించారు. ఆ రోజుల్లో విప్లవ రచయిత వరవరరావు ఢిల్లీలోనే తలదాచుకుంటున్న విషయాన్ని నేను వెల్లడించాను. 'ఆయనతో చర్చించడానికి సిద్ధమే' అని జైరాం అన్నారు. అందుకు చిదంబరం అనుమతి కూడా తీసుకున్నారు.

# రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఏపీకి శాశ్వత రాజధానిగా అమరావతి:

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందని భాజపా ఎంపీ పురందేశ్వరి అన్నారు. లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్వహించిన చర్చలో ఆమె మాట్లాడారు.

"ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన ప్రక్రియ అరాచకంగా జరిగింది. ఆనాడు చర్చ లేకుండానే రాష్ట్ర విభజన చేశారు. పార్లమెంట్‌లో లైట్లు, కెమెరాలు ఆపి బిల్లు పాస్ చేశారు. చట్టాన్ని గౌరవించి విభజనను ప్రజలు అంగీకరించారు. ఆ తర్వాత ఏపీకి రాజధాని అవసరం వచ్చింది. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ పాలన ప్రారంభమైంది. విభజన ఆగ్రహం నుంచి రాజధాని అమరావతి పుట్టింది. రాజధానికి 29వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములిచ్చారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక అమరావతి భవితవ్యం అంధకారంలో పడింది. త్యాగం చేసిన రైతుల పట్ల గత ప్రభుత్వం అమానుషంగా ప్రవర్తించింది" అని పురందేశ్వరి అన్నారు.

# ఇది అమరావతి విజయం..

మొదటి పేజీ తరువాయి

"ఒకే రాష్ట్రం– ఒకే రాజధాని నినాదంతో, అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో.. రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ ఏపీ అసెంబ్లీ ఇటీవల ఏకగ్రీవ తీర్మానం చేసింది. తాజాగా అమరావతికి చట్టబద్ధత బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి, ఆమోదించడం కోట్లాది ప్రజలు గర్వించదగ్గ సందర్భం. కేంద్ర ప్రభుత్వానికి, మద్దతుగా నిలిచిన పార్టీలకు కృతజ్ఞతలు. ఇది ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్ష. ఇది అమరావతి విజయం.. ఏపీ ప్రజల విజయం.. రైతుల త్యాగాలకు లభించిన దైవ ఆశీస్సులు.. శాంతియుత పోరాట ఫలితం" అని మంత్రి లోకేశ్ 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.

ఆ చర్చ చూస్తుంటే.. రోమాలు నిక్కబొడుచుకున్నాయ్

"అమరావతికి చట్టబద్ధత బిల్లుపై పార్లమెంటులో జరిగిన చర్చను టీవీలో వీక్షించాను. ఇది ఉత్కంఠ రేపింది. అమరావతి చరిత్ర, సంస్కృతి, ఆవశ్యకతను సభ్యులు వివరిస్తుంటే.. ఒక ఆంధ్రుడిగా రోమాలు నిక్కబొడుచుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం, దేశంలోని వివిధ పార్టీలు మద్దతుగా నిలవడం ఐదుకోట్ల ఆంధ్ర ప్రజల ఆకాంక్షకు అద్దం పట్టింది. ఈ చర్చలో పాల్గొనకుండా వైకాపా సభ్యులు వాకౌట్ చేయడం వారి ద్రోహబుద్ధికి నిదర్శనం. జగన్ ఎన్ని జన్మలెత్తినా అమరావతిలో ఒక్క ఇటుకనూ తాకలేరు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధినీ ఆపలేరు" అని పేర్కొన్నారు.

# పులి సంచరిస్తోందని తెలియక.. చిక్కుకున్న 50 మంది సందర్శకులు

మొదటి పేజీ తరువాయి

దేవీపట్నం మండలం రామదుర్గం కొండల్లో పెద్ద పులి సంచారం కలకలం రేపుతోంది. ఈ విషయం తెలియక.. రాజానగరం మండలానికి చెందిన సుమారు 50 మంది సందర్శకులు ఆ ప్రాంతంలో విహారయాత్రకు వెళ్లారు. అక్కడ పులి సంచారంతో సందర్శకులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.

ఈ విషయంపై ఎంపీ పురందేశ్వరి కార్యాలయ సిబ్బంది.. వెంటనే జిల్లా కలెక్టర్, డీఎఫ్‌వోకు సమాచారం అందించారు. దీంతో సందర్శకులను సురక్షితంగా తీసుకొచ్చేందుకు అటవీశాఖ బృందాలు రంగంలోకి దిగాయి. గత 5 రోజులుగా దేవీపట్నం మండలం గోదావరి తీరంలోనే పులి తిరుగుతోంది. దీనిపై ఎప్పటికప్పుడు అటవీ శాఖ అధికారులు సమాచారం అందిస్తున్నారు. అయితే, ఈ విషయం తెలుసుకోకుండా సందర్శకులు రామదుర్గం కొండకు వెళ్లి చిక్కుకుపోయారు.

# కాంగ్రెస్ 'యువరాజు'కు వందోసారి కూడా ఓటమి తప్పదు: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

అస్సాంలో భాజపా మూడోసారి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ని ఉద్దేశిస్తూ.. 'ఆ పార్టీ యువరాజుకు వందోసారి కూడా ఓటమి తప్పదు' అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మోదీ అస్సాంలో పర్యటించారు. ఈ సందర్భంగా గోగముఖ్‌లో జరిగిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు.


'అస్సాం మాజీ సీఎం సర్బానంద సోనోవాల్ నాయకత్వంలో, ప్రస్తుత సీఎం హిమంత బిశ్వశర్మ నాయకత్వంలో రాష్ట్రం చాలా అభివృద్ధి చెందింది. ఈసారి కూడా ఎన్డీయే ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టడం ఖాయం. అలాగే కాంగ్రెస్ కూడా వరుసగా మూడోసారి ఓటమి చవిచూడాల్సి వస్తుంది. ఆ పార్టీ యువరాజుకు వందోసారి కూడా ఓటమి తప్పదు' అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం) విభజన విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం భాజపా విడుదల చేసిన మ్యానిఫెస్టో గురించి ప్రధాని ప్రస్తావించారు. అస్సాంలో ఉమ్మడి పౌర స్మృతి ని అమలుచేస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆదివాసీల హక్కులను కాపాడతామన్నారు.

తేయాకు తోటలో మోదీ సెల్ఫీ

అంతకుముందు దిబ్రుగఢ్ జిల్లాలోని ఒక తేయాకు తోటను ప్రధాని మోదీ సందర్శించారు. అక్కడి మహిళా కార్మికులతో కలిసి తేయాకు ఆకులను కోశారు. వారితో సెల్ఫీలు కూడా దిగారు. ఈ ఫొటోలను మోదీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు.

# నేటి నుంచి భూభారతి అమలు

మొదటి పేజీ తరువాయి



తెలంగాణలో భూ వివాదాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది . ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి సేవలు అమలు చేయనుంది. ప్రయోగాత్మకంగా 5 మండలాల్లో పోర్టల్ ప్రారంభం కానుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి,నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో భూభారతి అమలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పోర్టల్ ప్రారంభంపై బుధవారం అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రివ్యూ నిర్వహించారు . ఈ సందర్భంగా భూభారతితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేసి, రెండో దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు భూభారతి చట్టాన్ని తెచ్చామని, వ్యవసాయ భూముల క్రయవిక్రయాల సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలోనే భూధార్ నంబర్‌ను కేటాయించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే నక్ష లేని ఐదు గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి, భూధార్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఒక్క క్లిక్‌తో రైతుల భూములకు సంబంధించిన పూర్తి సమాచారం లభించేలా పోర్టల్‌ను రూపొందించామని, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయ్యి వివరాలు పొందవచ్చని చెప్పారు. ధరణిలో 36 మాడ్యూల్స్ ఉండగా.. వాటి గందరగోళానికి చెక్?పెడుతూ భూభారతిలో అన్నింటినీ ఒకే చాప్టర్ కిందకు తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు.

# ట్రంప్ చితిమంటల్లో ప్రపంచం విలవిల

మొదటి పేజీ తరువాయి

అప్పుడు జనం నిరాశతో లొంగిపోతారనే అమెరికా అనుసరిస్తున్న విధానం ప్రపంచ దేశాలకు గుదిబండగా మారాయి. అమెరికా అడుగుజాడల్లో నడుస్తున్న ఇజ్రాయిల్ కూడా రెచ్చిపోవడం దారుణం. ఇదే క్రమంలో భారత ఆర్థిక వ్యవస్థ దిగజారుతుండటం ఆందోళనకరం. మన ఆర్థిక వ్యవస్థ త్వరలోనే ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయిని చేరుకుంటుందన్న మోడీ లక్ష్యానికి గండిపడినట్లే. ఎందుకంటే మన ఆర్థిక వ్యవస్థ కూడా ప్రపంచ దేశాల మీద ఆధారపడి నడుస్తోంది. దీనికితోడు చమురు దిగుమతులపై ప్రభావం కారణంగా దేశంలో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా తయారయ్యింది. చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ 95కి పడిపోయింది. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చేనాటికి 2013లో డాలర్‌తో రూపాయి విలువ పోలిస్తే 62గా ఉండేది. రూపాయి విలువ అత్యంత ప్రమాదకర స్థాయికి చేరిందని అప్పట్లో నిర్మలా సీతారామన్, మోడీ విమర్శించారు. ఇప్పుడు అంతా బాగుందని పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక మంత్రి ప్రకటించడం విడ్డూరం. డాలర్ పడిపోతున్న సమయంలో సైతం రూపాయి విలువ దిగజారడం, ఆసియా లోనే అత్యంత అధ్వాన స్థితికి చేరుకోవడం కేంద్రం వైఫల్యాన్ని చాటిచెప్పేదే. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ఆర్థిక సూచీల వృద్ధి మందగించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తన తాజా నివేదికలో ప్రకటించింది. వాస్తవానికి యుద్ధం ప్రారంభానికి ముందే మన ఆర్థిక వ్యవస్థ ఆందోళనకర స్థితిలో ఉంది. దేశీయ ముడి చమురు పరిశ్రమ గత 24 నెలల్లో 20 నెలలు కుంచించుకుపోయింది. ప్రస్తుత ఎల్‌పిజి, పెట్రో ఉత్పత్తుల సంక్షోభానికి, తద్వారా ఆర్థిక రంగానికి ముప్పుగా పరిణమించిందనేది నిర్వివాదాంశం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రెండంకెల స్థాయిలో క్షీణిస్తున్నాయి. ఎగుమతులు గత కొన్ని నెలలుగా 5 శాతం నుండి 7 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేస్తున్నాయి.సరుకుల ఎగుమతులు 0.8 శాతం పతనమై 36.61 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. పశ్చిమాసియా సంక్షోభం, అమెరికా విధిస్తున్న కొత్త టారిఫ్‌లు భారత తయారీ రంగానికి, ముఖ్యంగా ఐటి, ఫార్మా ఎగుమతులకు గొడ్డలి పెట్టుగా మారాయి. ఉత్పత్తికి డిమాండ్ తగ్గిపోయిందని ఈ గణాంకాలన్నీ చెబుతూనే ఉన్నాయి. కేంద్రం చెబుతున్నట్టు 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకోవాలంటే దేశ జిడిపి కనీసం 8 నుండి 9 శాతం స్థిరమైన వృద్ధిని నమోదు చేయాలి. వాస్తవంగా 5 శాతానికి మించదనేది నిపుణుల వాదనగా ఉంది. స్టాక్ మార్కెట్‌కు ఈ యేడాది 'బ్లాక్ ఇయర్'గానే మిగిలిపోయింది. లక్షల కోట్ల సంపద ఆవిరైంది. విదేశీ పెట్టుబడిదారులు గత ఏడాది కాలంలో రూ.1.80 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకోవడం మార్కెట్లను అగాథంలోకి నెట్టేసింది. పశ్చిమాసియాలో అమెరికా– ఇజ్రాయిల్ రుద్దిన యుద్ధం మనదేశాన్ని గణనీయంగా దెబ్బతీసింది.ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సామాన్యుల జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.2 శాతానికి ఎగిసి 10 నెలల గరిష్ట స్థాయికి చేరుకోవడం ప్రమాద ఘంటికగా చూడాలి. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ విద్యావంతులకు సరిపడా ఉద్యోగాలను సృష్టించలేక పోతోంది. ప్రభుత్వ విధానాలు కొన్ని కార్పొరేట్ సంస్థల లాభాలకూ, కుబేరుల సంపద పెరుగుదలకూ ఉపయోగపడుతున్నాయి. అసమానతలు తీవ్రమవుతున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి వర్గాలు దారిద్ర్యంలోకి నెట్టబడుతున్నారు. ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడం, చిన్న పరిశ్రమలు కునారిల్లడం ఇందుకు నిదర్శనం. వాస్తవ సమస్యలను గుర్తించి పరిష్కరించినప్పుడే దేశానికి నిజమైన ఆర్థిక పురోగతి సాధ్యం. ఇరాన్‌పై దాడుల తరువాత అనేక దేశాల్లో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. వాటి విలువ ఎంత అన్నది స్పష్టంగా చెప్పలేము. మన దేశంలో రూ.51 లక్షల కోట్లు నష్టపోయినట్లు అంచనా, ఇంకా పతనం కొనసాగితే నష్టాలు పెరుగుతాయి. ఈ ఏడాది చివరి నాటికి అమెరికా మాంద్యంలోకి వెళ్లేందుకు 37 శాతం అవకాశాలున్నట్లు పోలీ మార్కెట్ అంచనా వేసింది. కార్పొరేట్ కంపెనీలు పెరిగిన ఖర్చులను వినియోగదారుల మీద మోపితే ద్రవ్యోల్బణం పెరుగు తుంది, పెట్టుబడులు పెట్టేవారు ఆచితూచి అడుగేస్తారు, నియామకాలు తగ్గిపోతాయి. పశ్చిమాసియా సంక్షోభాన్ని ట్రంప్ ఎలా ముగిస్తాడో తెలియదు. స్వస్థి పలకటం అనివార్యం, అయితే అది అమెరికా నిర్దేశించినట్లు కాదు. ఇప్పుడు ఇరాన్ తన షరతులను ముందుకు తెస్తున్నది, ఇది ట్రంప్ కలలో కూడా ఊహించి ఉండడు.

# అమరావతి బిల్లుకు లోక్‌సభలో ఆమోదం..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు.. లోక్‌సభలో ఆమోదం పొందడాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. ఏపీ ప్రజలకు అభినందనలు తెలిపారు. తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలను కూడా వెంటనే అమలు చేయాలని కేంద్రానికి డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలులో కేంద్రం వివక్ష చూపుతోందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. "బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం వంటి హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వంటి అంశాల్లో కూడా కేంద్రం మాట తప్పింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి" అని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు.

# కాజీపేట కేంద్రంగా నూతన రైల్వే డివిజన్ ఇవ్వాలి.

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: తెలంగాణలోని కాజీపేట కేంద్రంగా నూతన రైల్వే డివిజన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు. ఈ లేఖను బీఆర్ఎస్ ఎంపీల బృందం దిల్లీలో కేంద్ర మంత్రికి అందించింది."దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్‌పై పనిభారం విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం సికింద్రాబాద్ డివిజన్ ట్రాక్ పరిధి 2,755 కిలోమీటర్లుగా ఉంది. రాబోయే రోజుల్లో వాడి– రాయచూర్, విష్ణుపురం– బీబీనగర్ డబ్లింగ్ పనులు పూర్తయితే.. అది దాదాపు 3,150 కిలోమీటర్లకు చేరుకుంటుంది. భారతీయ రైల్వేల పరిపాలనా ప్రమాణాల ప్రకారం ఒక డివిజన్‌కు ఉండాల్సిన పరిమితి కంటే ఇది చాలా ఎక్కువ.

ఎక్కువ కిలోమీటర్లు, పనిభారం ఉన్నందున సికింద్రాబాద్ డివిజన్ నిర్వహణ అత్యంత సంక్లిష్టంగా మారింది. ఇది రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయడం.. పరిపాలనా సౌలభ్యం, కార్యకలాపాల రీత్యా అత్యంత అవసరం. దీంతో ఉత్తర, తూర్పు తెలంగాణ ప్రాంతాల్లో రైల్వే సేవలు మెరుగుపడటమే కాకుండా, సమతుల్య ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ విజ్ఞప్తికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీలు తెలిపారు.

# "మార్పు"ద్వారా ఆర్థిక సహాయం

**- కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ వినూత్న**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గతంలో ఎక్సైజ్ నేరాలకు పాల్పడిన 30 మందికి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మార్పు కార్యక్రమం ద్వారా ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు కల్పించబడ్డాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ బి. విన్నుత్న పాల్గొని లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి జీవన విధానాలు, ఉపాధి పురోగతిని సమీక్షించారు. గతంలో సారా అమ్మకం వంటి అక్రమ కార్యకలాపాలలో నిమగ్నమైన ఈ వ్యక్తులు, ప్రస్తుతం ప్రభుత్వ పునరావాస చర్యల ఫలితంగా క్రమబద్ధమైన ఉపాధి మార్గాల్లోకి మారి స్వయం ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. ఈ మార్పు కార్యక్రమం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా, సమాజంలో గౌరవప్రదమైన స్థానం కూడా పొందుతున్నారని అధికారులు తెలిపారు. సబ్ కలెక్టర్ బి. విన్నుత్న మాట్లాడుతూ, "ప్రభుత్వం చేపడుతున్న మార్పు కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దారి తీస్తున్నాయి. లబ్ధిదారుల విజయ గాథలు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. మరింత మంది ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని సత్ప్రవర్తన మార్గంలోకి రావాలి" అని పేర్కొన్నారు లి.



**మార్పు కార్యక్రమ ముఖ్యాంశాలు :**

ఎక్సైజ్ నేరాల నుండి విముక్తి పొందిన వారికి పునరావాసం

- బ్యాంకుల ద్వారా సులభ రుణాల మంజూరు
- స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాల ప్రోత్సాహం
- వృత్తి పరమైన శిక్షణ కార్యక్రమాలు
- లబ్ధిదారులపై నిరంతర పర్యవేక్షణ
- కుటుంబాల ఆర్థిక స్థిరత్వం పెంపు
- నేరాలకు దూరంగా ఉండేందుకు అవగాహన

**ఇంకా చేపట్టిన చర్యలు:**

మహిళలకు ప్రత్యేక సహాయ పథకాలు

- యువతకు వ్యాపార మార్గదర్శకత్వం
- బ్యాంకులు ప్రభుత్వ శాఖల సమన్వయం
- గ్రామస్థాయిలో అవగాహన శిబిరాలు
- విజయవంతమైన లబ్ధిదారుల అనుభవాల పంచకం
- ఫాలోఅప్ సమీక్షలు, కౌన్సెలింగ్

ఈ తరహా పునరావాస కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తరించి, ఎక్సైజ్ నేరాల నిర్మూలనతో పాటు సామాజిక సమతౌల్యం, శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ అనిత, నాలుగు మండలాలకు చెందిన కమ్యూనిటీ కోఆర్డినేటర్లు (సీసీలు), ఏపీఎంలు, ప్రొహిబిషన్ ఓ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎ. మస్తానయ్య సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# గవర్నర్ పోలవరం ప్రాజెక్టు పరిశీలన

**- పాల్గొన్న రాష్ట్ర మంత్రి నిమ్మల, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, కుటుంబసభ్యులతో గురువారం కాకినాడ నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో పోలవరం హిల్ వ్యూ ప్రాంతానికి 1:55 గంటలకు చేరుకుని, అక్కడి నుండి ప్రాజెక్టు నిర్మాణ పనులను సమగ్రంగా పరిశీలించారు గవర్నర్‌కు ఇంజనీరింగ్ చీఫ్ నరసింహామూర్తి, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు , పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జలవనరుల శాఖ అధికారులు, మేఘా నిర్మాణ సంస్థ ప్రతినిధులు పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ప్రాజెక్టు నిర్మాణ పురోగతి, ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై జలవనరుల శాఖ అధికారులు గవర్నర్‌కు వివరంగా నివేదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ పాల్గొన్నారు.

# సక్రమంగా మెనూ అందించాలి

**- బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే బాలరాజు**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
జీలుగుమిల్లిలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల పాఠశాల వసతి గృహాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు అందిస్తున్న సౌకర్యాలపై సమగ్రంగా పరిశీలన జరిపిన ఆయన, ముఖ్యంగా భోజన వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించారు. వసతి గృహంలో విద్యార్థినులకు అందించే ఆహారం మెనూ ప్రకారం సరైన విధంగా అందుతున్నదా లేదా అన్న అంశాన్ని స్వయంగా పరిశీలించి, వంటశాలను తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానం వంటి అంశాలను గమనించి, ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని





వసతి గృహ సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, ఆహార నాణ్యతలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా సహించబోమని కఠినంగా హెచ్చరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మెనూ అమలు చేయడం ప్రతి వార్డెన్ బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతి, పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ద్వారా వారి విద్యా ప్రగతికి బాటలు వేయాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలు మరింత తరచుగా నిర్వహిస్తామని తెలిపారు. అలాగే విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, అవసరమైన సౌకర్యాలు తక్షణమే కల్పించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ మరియు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# గవర్నర్ ని కలిసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**- జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జిల్లా కార్యదర్శి కుమార్ గద్దమణుగు రవికుమార్**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ నేడు పోలవరం ప్రాజెక్ట్ సందర్శనకు విచ్చేశారు. ప్రాజెక్ట్ పనులను పరిశీలించేందుకు వచ్చిన గవర్నర్ ని పోలవరం శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. అనంతరం పోలవరం ప్రాజెక్టును సందర్శించారు, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన మాట ప్రకారం 2027 నాటికల్లా పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందని గవర్నర్ ప్రశంసించారు. పోలవరం ఒక జాతీయ ప్రాజెక్టు, ప్రాజెక్టు పూర్తవడం వల్ల ఎన్నో కోట్ల మంది ప్రజల లబ్ధి పొందుతారని తెలియజేశారు.

# అపరాల రైతులు ఆందోళన

**- కొనుగోలు నిబంధనల పట్ల రైతులు ఆగ్రహం.**
**- రైతుల నుండి పెసర, మినుములు వెంటనే కొనుగోలు చేయాలి**
**- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్.**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
అపరాలు కొనుగోలు నిబంధనల పట్ల, కొనుగోలు ఆలస్యం పట్ల బుధవారం ఏలూరు శివారు సుంకరివారితోట రైతు సేవా కేంద్రం వద్ద అపరాల రైతులు ఆందోళన చేశారు. అధికారుల తీరు పట్ల ఆగ్రహం చేశారు. రైతు సేవా కేంద్రం వద్దకు తీసుకువచ్చిన పంట రోజులు తరబడి ఇక్కడే ఉండిపోవడం వలన ఆ పంటను కాపలాకు రాత్రులు,పగలు ఇక్కడే పడిగాపులు పడాల్సి వస్తోందని, రైతుల ఇబ్బందులు అర్థం చేసుకోకుండా అధికార యంత్రాంగం వ్యవహరిస్తోందని అపరాల రైతుల ఆవేదన వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రం ముందు ధర్నా నిర్వహించి ఆందోళన చేపట్టారు. రైతు సేవా కేంద్రం వద్దకు తీసుకు వచ్చిన పంటను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ పరిశీలించారు. అనంతరం అక్కడికి వచ్చిన మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ తో సంప్రదింపులు జరుపగా పెసర పంటను వెంటనే గోడౌన్స్ కు తరలిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఒకవైపు కొనుగోలు టార్గెట్ పూర్తయిందని గత కొన్ని రోజులుగా కొనుగోలు నిలిపివేయడంతో అపరాల రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రైతులు పండించిన పెసర,మినుము పంటలను పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు నిబంధనలతో రైతులను ఇబ్బందులు గురి చేయడం తగదన్నారు. ఇప్పటికే తగిన దిగుబడులు రాక, పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయి అపరాల రైతులు నష్టపోయారని చెప్పారు.





అపరాల కొనుగోలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కోట్ల మంది ఏపీ ప్రజలు సంతోషించే తరుణం

**- అమరావతికి చట్టబద్దతపై టిడిపి మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగు హర్షం**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు కేంద్రం ఉభయసభలలో ఆమోదం తెలపడంపై తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు( నాగు) హర్షం వ్యక్తం చేశారు. ఇది ఏపీ చరిత్రలో కీలక ఘట్టమని పేర్కొన్నారు. ఐదు కోట్ల మంది ప్రజలు సంతోషించే శుభ సందర్భమని తెలిపారు. అమరావతి రైతుల త్యాగం, శాంతియుత పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. సీఎం చంద్రబాబు పాలనలో అమరావతి దేదీప్యమానంగా వెలగబోతుందన్నారు. ఈ బిల్లు ఆమోదానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , విద్యాశాఖామంత్రి లోకేష్ చేసిన కృషికి అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పై ప్రధాని నరేంద్ర మోదీ చూపిస్తున్న ప్రేమాభిమానాలకు నాగు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిల్లుకు మద్దతు పలికిన పార్టీలు, ఎంపీలకు ధన్యవాదాలు తెలిపారు.

# రంగోలి వెలుగుల రాజధాని "అమరావతి"

**- తహశీల్దార్ కార్యాలయంలో దీపపు కాంతులు,ముత్యాల ముగ్గులతో ఆహ్వానం**
**- జాతీయ జెండాలను చేతబట్టి అమరావతికి స్వాగతం పలికిన కూటమినాయకులు**
**- జై అమరావతి..జయహో అమరావతి నినాదాలతో మార్మోగిన కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
రాష్ట్ర రాజధాని అమరావతి బిల్లు లోక్ సభ, రాజ్యసభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొంది, చట్టబద్ధత లభించడం పట్ల తెలుగుదేశంపార్టీ శ్రేణులు, కూటమి నాయకులు,ప్రజల్లో ఆనందం పెల్లుబికింది. మండలాల ప్రజలు మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువమంత్రివర్యులు నారా లోకేష్ కి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే రాజధాని అమరావతి...తెలుగువారి కీర్తి ప్రతిష్టలకు తలమానికంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ శ్రేణులు పెద్దఎత్తున జాతీయ జెండాలను చేతబట్టి జయజయ ధ్వానాలు పలికారు. మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ పిచ్చుక రాజు,జన సేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్, బిజెపి ధార్మిక శాఖ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్షణాచార్యులు,మంత్రి గోపాలకృష్ణ,నరేశ్, నరేంద్ర రాజు, రాంబాబు,రమణరాజు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద దీపపు కాంతులు,రంగోళి ముగ్గులు: రాష్ట్ర రాజధానిగా అమరావతి కి చట్టబద్ధత ను సాధించిన సందర్భంగా ప్రభుత్వం ఆదేశాల ప్రకారం కుక్కునూరు , వేలేరుపాడు మండలాల కార్యాలయాల వద్ద "జై అమరావతి" అని రంగోలి ముగ్గులు వేసి, రాష్ట్ర రాజధానిగా అమరావతికి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.రమేశ్ బాబు,ఎంపీడీఓ కెసీహెచ్ నాగరాజు , కార్యదర్శులు ధర్మగోవింద్, గణేష్ పాల్గొన్నారు."" ఈ న్యూస్ హైలైట్ చేయగలరని మనవి""





# అనుమతి లేని గ్యాస్ నిల్వలు, విక్రయాలపై ఉక్కు పాదం

**– అనధికార గ్యాస్ సిలిండర్ల దుకాణం పై మెరుపు దాడి చేసి షాపుకు సీల్ వేయించిన సబ్ కలెక్టర్ వినూత్న**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



అనుమతి లేని గ్యాస్ సిలిండర్ల నిల్వలు, విక్రయాలు సహించేది లేదని నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న గ్యాస్ అక్రమార్కులను హెచ్చరించారు.నూజివీడు పట్టణం 17 వ వార్డు లోని ఓ దుకాణంలో అనుమతి లేకుండా, అక్రమంగా గ్యాస్ సిలిండర్లను నిల్వ చేసి,అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఫిర్యాదు గురువారం సబ్ కలెక్టర్ కు అందడంతో, హుటాహుటిన ఆమె బస్ స్టాండ్ సమీపంలోని దుకాణం వద్దకు చేరుకున్నారు.అప్పటికే షాపుకు తాళాలు వేసి ఉండడంతో, షాపుకు సీల్ వేయించారు.అనంతరం సబ్ కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ నూజివీడు డివిజన్, పట్టణ పరిధిలో ఎక్కడైనా గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేసినా, విక్రయించినా సహించేది లేదని హెచ్చరించారు.సబ్ కలెక్టర్ సందర్శన సమయంలో షాపు వద్ద ఎవరూ లేకపోవడంతో స్వయంగా సీల్ వేయించి,షో కాజ్ నోటీసును డోర్ కు అంటించారు.

# మహిళా సాధికారతకు చేదోడుగా ఉచిత బస్సు సౌకర్యం:

**– పేద కుటుంబాల ఉపాధికి ఊతమిచ్చిన ఉచిత ప్రయాణం**

**– ఆర్థిక స్వావలంబన దిశగా మహిళల అడుగులు**

**– శ్రమశక్తికి వెన్నుదన్నుగా నిలుస్తున్న ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం**

**– ప్రతిరోజూ 35 లక్షల మంది మహిళలకు లబ్ధి**

**– రాష్ట్రవ్యాప్తంగా 290 కోట్లకు చేరిన జీరో ఛార్జీ టిక్కెట్లు**

**– ఉచిత ప్రయాణంతో మహిళలకు రూ. 10,000 కోట్ల ఆదా**

**– కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

గాయత్రి వార్తలు

కొత్తగూడెం : మహిళా సాధికారతకు చేదోడుగా ఉచిత బస్సు సౌకర్యం ఎంతగానో తోడ్పడుతుందని, ఈ పథకం పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని




సాంబశివరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీ ఆరుగ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన నేపథ్యంలో, గురువారం కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండు ఆవరణలో '99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక' సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా గొప్ప అడుగు అని, నిత్యం కష్టపడే శ్రమశక్తికి ఇది వెన్నుదన్నుగా నిలుస్తుందని ఆయన కొనియాడారు. ఈ సౌకర్యం వల్ల మహిళలు తమ పనుల నిమిత్తం ప్రయాణించేటప్పుడు ఛార్జీల భారం తగ్గి, ఆ మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు కూడా ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని, నిత్యం విధులకు వెళ్లే వారికి ఇది పెద్ద ఊరటనిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రతి రోజూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 లక్షల మంది మహిళలు ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 290 కోట్ల జీరో ఛార్జీ టిక్కెట్లు నమోదయ్యాయని, దీనివల్ల మహిళలకు సుమారు రూ. 10,000 కోట్ల మేర ప్రయాణ ఖర్చులు ఆదా అయ్యాయని వెల్లడించారు. ఈ పథకం మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలకు మార్కెటింగ్, ఇతర ఉపాధి పనులకు వెళ్లేందుకు ఇది ఒక వరమని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలనలో భాగంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం మరింత కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకొని లబ్ధిపొందిన పలువురు మహిళలను ఎమ్మెల్యే శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్, వంగ వెంకట్, డిపో మేనేజర్ రాజ్య లక్ష్మి, డిప్యూటీ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, సిబ్బంది వై నాగేశ్వర్ రావు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దలకు కొమ్ముకాస్తున్నారు రెండో రోజుకు రిలే దీక్షలు



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 3, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం

పెద్దలకు, పెత్తందార్లకు రెవెన్యూ యంత్రాంగం కొమ్ముకాస్తోందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ ఆరోపించారు. తమకు, తమ భూములకు పెత్తందార్ల నుంచి రక్షణ కల్పించాలంటూ తొట్టంబేడు మండలంలోని పూడి గ్రామానికి చెందిన గిరిజనులు కేవీపీఎస్, గిరిజన, ఎరుకల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద గురువారం రెండో రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. వీరికి కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ సంఘీభావం తెలిపారు. ఈశ్వరమ్మ మాట్లాడుతూ పూడిలోని ఎరుకుల తెగకు చెందిన కంపా గోపాల్, మరికొన్ని కుటుంబాలకు న్యాయం చేయాలని స్వయంగా ఎస్టీ కమిషన్ చెప్పినా ఎందుకు ఆలస్యం జరుగుతోందని ప్రశ్నించారు. పెద్దలకో న్యాయం.. పేదలకో న్యాయమా..? అంటూ నిలదీశారు. అక్కడి పెత్తందారులైన నరసింహులు నాయుడు మాధవ నాయుడు, రత్నయ్య నాయుడు గిరిజనులను ఇబ్బంది పెడుతూ, భూమిలోకి అడుగుపెట్టనీయకుండా దౌర్జన్యానికి దిగుతున్నా అడిగే నాథుడు లేకుండాపోయారని వాపోయారు. గత రెండు రోజులుగా సాక్షాత్తు ఆర్డీవో కార్యాలయం ఎదుటే నిరసన తెలుపుతున్నా శ్రీకాళహస్తి ఆర్డీవో కనీసం బాధితులను పరామర్శించిన పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి గిరిజనులకు న్యాయం చేయకుంటే ఆమరణ నిరాహార దీక్షకు సైతం పూనుకుంటామని హెచ్చరించారు. గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి హరినాథ్, కేవీపీఎస్ నాయకులు గంధం మణి, గురవయ్య, వేణు, బాధితులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**– రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**– ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక గ్రామసభల్లో పాల్గొన్న కొత్వాల**

గాయత్రి వార్తలు

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నదని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) లో భాగంగా గురువారం పాల్వంచ మండలం పరిధిలోని నాగారం, బసవతారక కాలనీలలో జరిగిన గ్రామ సభలలో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవతారక కాలనీ గ్రామ సభలో కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంఅన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి చేపడుతున్నదన్నారు. లిఆరు గ్యారంటీలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం, మహాళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ పథకం, సన్న రకం ధాన్యం కొనుగోలుకు క్వింటాకు 500 రూపాయలు బోనస్, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, త్వరలో కొత్త పెన్షన్ ల పంపిణి, కొత్త రేషన్ కార్డుల పంపిణి, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ల మంజూరు వంటి పథకాలు ప్రజలకు అందిస్తున్నదని కొత్వాల అన్నారు. త్వరలో ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం, ఇంటర్మీడియట్ వరకు అల్పాహారం పథకం, మధ్యాహ్న భోజన పథకం వంటి పథకాలు చేపట్టబోతున్నదన్నారు. ప్రజలు కాంగ్రెస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎం డి ఓ నారాయణ, బసవతారక కాలనీ సర్పంచ్ జర్పుల కాశమ్మ, ఉప



సర్పంచ్ భాగ్యమ్మ, నాగారం సర్పంచ్ దారావత్ స్వప్న, ఉప సర్పంచ్ రంజిత్, స్పెషల్ ఆఫీసర్, మిషన్ భగీరథ ఏ ఈ మహేశ్వరీ, పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రాంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, చల్లా వెంకన్న, జర్పుల వెంకన్న, వార్డు సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన :మంత్రి అడ్లూరి.

**గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**

గాయత్రి వార్తలు



జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ శివారులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మపురి పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు మరణించగా మృతుల కుటుంబాలను గురువారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ముగ్గురు యువకుల కుటుంబాలను మంత్రి పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆదుకుంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి పోలీసులకు అధికారులకు సూచించారు.ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను మంత్రి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని మంత్రి ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. మంత్రి వెంట జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ తో పాటు ధర్మపురికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# శ్రీ. సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

**– ముఖ్య అతిథులుగా పాల్గొన్న అదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్**

గాయత్రి వార్తలు



కొత్తగూడెం :గురువారం నాడు శ్రీ సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని అదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ ఆద్వర్యంలో జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ ఐ.డి.ఒ.సి. భద్రాద్రి కొత్తగూడెం నందు ఉ॥11:00 ని॥లకు కార్యక్రమము ఏర్పాటు చేసినారు. శ్రీ. సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ చిత్రపటమునకు పూల మాలను వేసి కార్యక్రమమును ప్రారంభించినారు, తదుపరి శ్రీ సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జీవిత చరిత్ర మన పిల్లల, భావితరాల వారికి తెలియజేయాలని కులవృత్తిని ప్రోత్సహకరంగా సాగే సూచనలు చేయడం జరిగినది. ప్రభుత్వం అందించే.ఫలాలను గ్రామ స్థాయి వరకు సమాచారం అందించాలని తెలియజేసినారు. ఈ కార్యాక్రమంలో బండి రాజుగౌడ్ ,బుర్ర ధన్రాజ్ కమ్మగారని శంకర్ గౌడ్ ,పాసినివెంకన్నగౌడ్ ,బొమ్మగాని రమేష్ గౌడ్ ,లక్ష్మీనారాయణ గౌడ్ ,సరేష్ గౌడ్ ,శ్రీమతి పి. విజయలక్ష్మి, కన్వీనర్ /జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, కార్యాలయ సిబ్బంది కార్యాక్రమంలో పాల్గొన్నారు. తదుపరి పలువురు బి.సి. నాయకులు ప్రసంగించినారు,

# అమరావతికి చట్టబద్ధత శ్రీకాళహస్తిలో తెలుగు యువత సంబరాలు



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 2,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లు ఆమోదం పొందడం ఐదు కోట్ల ఆంధ్రుల చారిత్రక విజయమని తెలుగు యువత నాయకులు పేర్కొన్నారు.శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజా నాయుడు సూచనలతో మండల యువత అధ్యక్షుడు వట్టికుండల పవన్ నాయుడు ఈ సందర్భంగా మాట్లాడారు. అమరావతి అభివృద్ధి రాష్ట్ర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా తొట్టంబేడు మండల కార్యాలయం వద్ద అంబేద్కర్, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి, తెలుగు యువత నాయకులతో కలిసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టంపాడు మండలానికి చెందిన యువత నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 30 అడుగుల రోడ్డు కొరకు సారపాక మేజర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కి వినతి పత్రం

గాయత్రి వార్తలు

బూర్గంపాడు మండలం సారపాక గ్రామ పరిధిలోని రామభద్ర ఐటిఐ కాలేజీ వద్ద నుండి గాంధీనగర్ కాలనీకి వెళ్లే బిటి రోడ్డు వేయించడం కోసం గ్రామసభలో సారపాక గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ సమక్షంలో ప్రత్యేక అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ 30 అడుగుల నిర్మాణం జరిగితే విద్యార్థుల కి రైతులకు మూడు కాలానిల ప్రజలకు ఎంతో సౌకర్య వంతంగా ఉంటుంది రోడ్డు కోసం గతంలో కూడా ఐటీడీఏ పీవో కి కూడా రోడ్డు కోసం పలుమార్లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డు నిర్మాణం చేపట్టవలసిందిగా కోరుతూ చుక్కపల్లి బాలాజీ బిజెపి జిల్లా నాయకులు పేరాల శ్రీనివాస్ సిపిఐ జిల్లా నాయకులు



**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.